ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 4 మే 2025




# యాదగిరిగుట్టలో 'వేదపాఠశాల' కోసం సన్నాహాలు షురూ



**టెంపుల్ సిటీలో వేదపాఠశాల ప్లేస్ ను పరిశీలించిన ఈవో వెంకటరావు**

**వేదపాఠశాల ఏర్పాటుపై 5న ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీతో రివ్యూ మీటింగ్**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్టలో ఉన్న టెంపుల్ సిటీలో ప్రభుత్వం నిర్మించే వేదపాఠశాల కోసం సన్నాహాలు షురూ అయ్యాయి. వేదపాఠశాల ఏర్పాటుపై ఈ నెల 5న హైదరాబాద్ ఎండోమెంట్ కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ రివ్యూ నిర్వహించనున్నారు. దీంతో టెంపుల్ సిటీలో వేదపాఠశాల కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని శనివారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో వెంకటరావు పరిశీలించారు. గ్రౌండ్ లెవల్ లో విజిట్ చేసి వేదపాఠశాల ప్రదేశాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఆలయ ఈవోగా రెండు రోజుల క్రితమే బాధ్యతలు చేపట్టిన వెంకటరావు.. వేదపాఠశాల గురించి పూర్తి వివరాలను ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేదపాఠశాల ఏర్పాటుపై ఈ నెల 5న ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీతో సమీక్ష సమావేశం ఉన్న నేపథ్యంలో.. పూర్తిస్థాయి అవగాహన కోసం వేదపాఠశాల ప్లేస్ ను ఈవో వెంకటరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రెసిడెన్షియల్ సూట్, త్వరలో అందుబాటులోకి రానున్న నూతన అన్నప్రసాద భవనం, పాతగుట్టను సైతం విజిట్ చేశారు.

**ఇప్పటికే వేదపాఠశాల కోసం జీవో, ఫండ్స్ రిలీజ్, ల్యాండ్ కేటాయింపు**

వేదవిద్యను అభ్యసించే విద్యార్థులకు అనుకూలంగా ఉండడం కోసం.. యాదగిరిగుట్టలోని టెంపుల్ సిటీలో వేదపాఠశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం సర్కార్ ప్రత్యేక జీవో జారీ చేయడమే కాకుండా నిధులు మంజూరు చేసి స్థలాన్ని సైతం కేటాయించింది. వేదపాఠశాల నిర్మాణం కోసం అడ్డంకిగా మారిన ల్యాండ్ ఇష్యూను క్లియర్ చేసిన ప్రభుత్వం 15 ఎకరాల భూమిని కేటాయించింది. అదేవిధంగా వేదపాఠశాల నిర్మాణం కోసం రూ.23.79 కోట్ల బడ్జెట్ కేటాయిస్తూ జీవో నంబర్ 124 ను సైతం ప్రభుత్వం జారీ చేసింది. మొత్తం బడ్జెట్ లో సీజీఎఫ్(క్రెడిట్ గ్యారంటీ ఫండ్) స్కీమ్ కింద ప్రభుత్వం రూ.13.79 కోట్లు మంజూరు చేయగా.. వైటీడీఏ రూ.5 కోట్లు, యాదగిరిగుట్ట దేవస్థానం రూ.5 కోట్లు ఇవ్వనుంది. ప్రభుత్వం టెండర్ ప్రక్రియ పూర్తి చేయగానే వేద పాఠశాల నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి.

**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వేద పాఠశాల**

**- యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకటరావు**

యాదగిరిగుట్టలోని టెంపుల్ సిటీలో అత్యాధునిక హంగులతో పాటు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వేద పాఠశాల నిర్మిస్తామని ఆలయ ఈవో వెంకటరావు తెలిపారు. ఇందుకోసం టెంపుల్ సిటీలో వైటీడీఏ(యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో ఉన్న 15 ఎకరాల భూమిని ప్రభుత్వం ఆలయానికి బదిలీ చేసిందన్నారు. ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ కంప్లీట్ చేయగానే పనులు ఆరంభించి, ఏడాదిలోపు ఫినిష్ చేసి వేద పాఠశాలను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఇదే విషయమై ఈ నెల 5న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ రివ్యూ నిర్వహించనున్నారని వెల్లడించారు. సమీక్ష అనంతరం వేదపాఠశాల నిర్మాణంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.



## గుట్టలో మోడీకి పాలాభిషేకం

**కుల గణన మోదీ సాహసం**

**పాలాభిషేకంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట పట్టణం- భారతదేశ ప్రధానమంత్రి శ నరేంద్ర మోడీ తీసుకున్న కుల గణన నిర్ణయం చరిత్రాత్మ కమైంది వారికి కృతజ్ఞతలు తెలుపుతూ యాదగిరి పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ గారు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వ నిర్ణయం వల్ల బడుగు బలహీన వర్గాలకు మేలుజరుగుతుంది సామాజిక న్యాయం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని బూటకపు మాటలు మానుకోవాలని వారు హెచ్చరించారు. అన్ని సామాజిక వర్గాలకు సమాన న్యాయం జరుగుతుంది సబకె సాత్ సబ్ కా వికాస్ లక్ష్యం గా ఈ దేశాన్నిఅన్ని రంగాల్లో ముందుకు తీసుకు పోతున్నారు. అని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ నాయకులతో పాలాభిషేకం చేశారు. రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల వాస్తవ స్థితిని అర్థం చేసుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యం. కుల గణన ఆధారంగా విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో ఓబీసీలకు మరిన్ని అవకాశాలు లభించేందుకు ఇది ఉపకరిస్తుందనీ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలన్నదే బిజెపి ధ్యేయం. ఈ గణన దేశాన్ని విభజించేందుకు కాదు సమగ్ర అభివృద్ధికి . పాలనా పారదర్శకతను సాధించేందుకు తీసుకున్న నిర్ణయం అని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమౌళి మరియు యాదగిరిగుట్ట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి భానుచందర్ గౌడ్ యాదగిరిగుట్ట పట్టణ బీజేవైఎం అధ్యక్షులు బోడ బుచ్చిబాబు బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పలుగుల సురేష్,ఆకుల దేవేందర్ పట్టణ ఓబిసి అధ్యక్షులు మందోజు నరేష్ బూత్ అధ్యక్షులు శివరాత్రి శ్రీశైలం నల్ల వాసుదేవ రెడ్డి కాలూరి విజయ్ శివరాత్రి వంశీ బిజెపి సీనియర్ నాయకులు బోనగిరి శ్యాంసుందర్ బెల్దే అశోక్ దొమోట ప్రభాకర్ లెంకలపల్లి శ్రీనివాస్ ఎరుకల చైతన్య గౌడ్ ఆలేటి కారణ ఆవుల సత్యనారాయణ పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేశారు.



# జనగామకు తాగునీళ్లు ఇంకెప్పుడు ఇస్తారు?

**రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ప్రశ్నించిన జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి**





జనగామ, మే 3: (రోమింగ్ న్యూస్) జనగామ కు తాగునీళ్లు ఇంకెప్పుడు ఇస్తారు అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జనగాం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి రాష్ట్ర మంత్రులను ప్రశ్నించారు. దేవాదుల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, భూసేకరణ పనులకు నిధులు కేటాయించాలని, మరి ముఖ్యంగా చీటకోడూరు డ్యామ్‌లో నీరు నింపి జనగామకు తాగునీరు అందించాలని, తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి జనగామఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేవన్నపేట పంపు హౌస్ వద్ద దేవాదుల మూడవ దశ పనులను పరిశీలించిన అనంతరం శనివారం జరిగిన దేవాదుల సమీక్షలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ జిల్లాలో మంచినీటి కొరతను వివరిస్తూ ఇక్కడి పరిస్థితులను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గంకు ధర్మసాగర్ నుంచి గండి రామారంకు వచ్చే 4 మోటార్లు గురించి మరియు సాగునీటి విషయాల పై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జనగామ ఎమ్మెల్యే డా. పల్లా తెలియచేసి దక్షిణ పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జనగామ నియోజకవర్గంలో ఆగిపోయిన దేవాదుల పనులు వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు . అలాగే మల్లన్న సాగర్ నుంచి తపాస్ పల్లి వద్ద ఆగిపోయిన కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలి..తపాస్‌పల్లికి మల్లన్నసాగర్ నుండి గ్రావిటీ ద్వారా నీటి ని తీసుకువచ్చే పనులు 25 శాతం పూర్తయ్యాయి. ఈ పనులు మరింత వేగంగా పూర్తయితే, ధర్మసాగర్ నుండి గండి రామారం మీదుగా తపాస్‌పల్లి వెళ్ళే భారం తక్కువ అవుతుంది. ఫలితంగా ఘన్‌పూర్, పాలకుర్తి వంటి తదితర ప్రాంతాలకు కూడా నీరు ఎక్కువగా వస్తుంది.. ఈ సమస్యను పరిష్కరించేందుకు పలు దఫాలుగా విజ్ఞప్తులు చేసాను అన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు దేవాదుల ప్రాజెక్టు కెనాల్ పనులు నిలిచిపోయాయి..నిధులు కేటాయించి కొనసాగించాలని వినతి.... దేవాదుల ప్రాజెక్టు లో భాగంగా బచ్చన్నపేట, చేర్యాల ప్రాంతాల్లో నిర్మాణం జరుగుతున్న కెనాల్ పనులు గత రెండేళ్లుగా నిలిచి పోయాయి. భూసేకరణ ప్రక్రియలో భాగంగా భూమిని సేకరించి కొంతమందికి పరిహారం ఇచ్చినప్పటికీ, ఇంకా కొంతమందికి పరిహారం ఇవ్వకపోవడం వల్ల పనులు ఆగిపోయాయి. ఈ విషయాన్ని భువనగిరి సమావేశంలో తమరి దృష్టికి తీసుకవచ్చాను అని, కాబట్టి ఇప్పటికైనా వెంటనే నిధులు కేటాయించి పనులు పునః ప్రారంభించాలని కోరారు. చీటకోడూరు డ్యామ్‌లో నీరు నింపి జనగామకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజల ముక్తకంఠంతో కోరుకుంటున్నారని కాబట్టి ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు ఆర్ఎస్ ఘన్‌పూర్ నుంచి అశ్వారావుపల్లి మీదుగా చీటకోడూరు వరకు 12 కిలోమీటర్ల గ్రావిటీ ద్వారా నీరు తీసుకురావడం జరుగుతోంది. ఈ నీరు చీటకోడూరు డ్యామ్‌లో నిల్వ చేసి, అక్కడి నుంచి జనగామ పట్టణానికి తాగునీరు సరఫరా చేస్తారు. కావున త్వరలోనే డ్యామ్‌లో నీరు నింపి, పట్టణానికి నిరంతర తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు..

**తరిగొప్పుల లిఫ్ట్ పనులను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి..**

తరిగొప్పుల,చిలుపూర్, వేలేరు మండ లాలకు సంబంధించిన లిఫ్ట్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో 3లిఫ్ట్ లకు సంబంధించి రూ.104 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అందులో ఒక లిఫ్ట్ ద్వారా తరిగొప్పుల మండలంలోని 15 గ్రామాలకు నీరు అందించే పనులు జరుగుతున్నాయో లేదో మంత్రిగారు పరిశీలించాలని, ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**మేంటెనెన్స్ పనులను గ్రీన్ చానెల్‌లో పెట్టాలని విజ్ఞప్తి..**

గత సీజన్ లో మెంటేనెన్స్ డబ్బులు ఆలస్యంగా ఇవ్వడం వలన 34 రోజులు మోటార్స్ ఆపివేయడం దురదృష్టకరం. ఇక నుంచి అయినా మెయింటెనెన్స్ పనులకు సంబంధించిన నిధులను గ్రీన్ ఛానెల్‌లో పెట్టాలని, ఇలాంటి పొరపాట్లు కొనరావృతం కాకుండా చూడాలని ఇలా జనగామ జిల్లా ప్రజలు పడుతున్న అవస్థలను,అనేక విషయాలను పరిష్కరించాలని జిల్లా మంత్రులను ఆయన కోరారు.

